క్లుప్తంగా

ట్రెకింగ్‌లో విద్యార్థుల ప్రతిభ


విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు

పెందుర్తి: మధ్యప్రదేశ్‌లోని పశ్చిమగ్రి వ్యాలీలో ఇటీవల జరిగిన జాతీయ అడ్వంచర్ పోటీల్లో పెందుర్తిలోని లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వ్యాలీ క్రాసింగ్, రెప్లింగ్, జిప్‌లైన్, స్కై సైక్లింగ్, మంకీ బ్రిడ్జి క్రాసింగ్, ట్రెకింగ్‌లలో పాఠశాలకు చెందిన తరుణ్, మనోజ్, సంపత్, రోహిత్ ప్రతిభ చూపి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ మంతెన పద్మావతి, డైరెక్టర్ కె.ఎస్.ఎన్ రాజు విద్యార్థులను అభినందించారు.

45 మద్యం సీసాల స్వాధీనం

పరవాడ: ముత్యాలమ్మపాలెం గ్రామానికి చెందిన అరిజిల్లి మసేనమ్మ 45 మద్యం సీసాలు (180 ఎంఎల్) తరలిస్తుండగా ఎస్ఐ టి.మల్లేశ్వరరావు శుక్రవారం రాత్రి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని మసేనమ్మపై కేసు నమోదు చేశామని సీఐ ఎస్.బాలసూర్యారావు చెప్పారు.

సికింద్రాబాద్–బ్రహ్మపూర్ మధ్య సమ్మర్ స్పెషల్స్

తాటిచెట్లపాలెం: వేసవి రద్దీ దృష్ట్యా సికింద్రాబాద్–బ్రహ్మపూర్–సికింద్రాబాద్ మధ్య పలు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డీసీఎం కె.సందీప్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సమ్మర్ స్పెషల్ రైళ్ల వివరాలిలా..

- సికింద్రాబాద్–బ్రహ్మపూర్(07035) రైలు ఈ నెల 11, 14 తేదీల్లో రాత్రి 8.45 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.33 గంటలకు దువ్వాడ చేరుకుని, తిరిగి 9.38 గంటలకు బయలుదేరి అదేరోజు మధ్యాహ్నం 2.45 గంటలకు బ్రహ్మపూర్ చేరుకుంటుంది.
- తిరుగు ప్రయాణంలో బ్రహ్మపూర్–సికింద్రాబాద్(07036) రైలు ఈ నెల 12, 15 తేదీల్లో సాయంత్రం 4.45 గంటలకు బ్రహ్మపూర్‌లో బయలుదేరి అదేరోజు రాత్రి 9.55 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ నుంచి 10 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 10.05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.
- సికింద్రాబాద్–బ్రహ్మపూర్(07027) స్పెషల్ రైలు ఈ నెల 10వ తేదీ రాత్రి 8.45 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.33 గంటలకు దువ్వాడ చేరుకుని, తిరిగి 9.38 గంటలకు బయలుదేరి అదేరోజు మధ్యాహ్నం 2.45 గంటలకు బ్రహ్మపూర్ చేరుకుంటుంది.
- తిరుగు ప్రయాణంలో బ్రహ్మపూర్–సికింద్రాబాద్(07028) రైలు ఈ నెల 11న సాయంత్రం 4.45 గంటలకు బ్రహ్మపూర్‌లో బయలుదేరి అదేరోజు రాత్రి 9.55 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ నుంచి 10 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.

వైఎస్సార్‌సీపీకి శిష్టకరణాల సంపూర్ణ మద్దతు


వైవీ సుబ్బారెడ్డిని సత్కరించి, మద్దతు తెలుపుతున్న శిష్టకరణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ అనూష పట్నాయక్, సంఘ నాయకులు

మధురవాడ: రానున్న ఎన్నికల్లో శిష్టకరణాలు అంతా వైఎస్సార్‌సీపీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు రాష్ట్ర శిష్టకరణాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ కె.అనూష పట్నాయక్, ఏపీ శిష్టకరణ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్‌కే మహంతి తెలిపారు. మధురవాడ ఐటీ సెజ్ జంక్షన్ వద్ద గల వైఎస్సార్ సీపీ రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి నివాసంలో ఆయనను, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని చెప్పారు. విజన్ విశాఖ పేరుతో విశాఖపట్నం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో వైఎస్సార్‌సీపీ ముందుకు వెళ్తోందన్నారు. త్వరలోనే ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి అందరి సమక్షంలోనే వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలుపుతామన్నారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో శిష్టకరణ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు, శిష్టకరణ అసోసియేషన్ నాయకులు గోపాలరావు, ఆదిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆలోచించి ఓటు వేయాలి

- డిప్యూటీ సీఎం,ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎనలేని అభివృద్ధి
- ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్


ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు


ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులు ముత్యాలనాయుడు, అదీప్‌రాజ్‌లను సత్కరిస్తున్న నాయకులు, మహిళా అభిమానులు

సబ్బవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనకు, చంద్రబాబు పాలనలో ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలంతా గుర్తించి ఈ ఎన్నికల్లో ఓటు వేయాలని డిప్యూటీ సీఎం, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు కోరారు. మండలంలోని ఇరువాడ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముత్యాలనాయుడు మాట్లాడుతూ వార్డు మెంబర్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన తనకు రెండు సార్లు ఎమ్మెల్యేగా,ఒక సారి మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా అత్యున్నత పదవులు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చారన్నారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే ఇటువంటి కీలకమైన బాధ్యతలు నిర్వహించడం సాధ్యమవుతుందన్నారు. మీ బిడ్డగా ఎంతో విశ్వాసంతో ఎంపీ అభ్యర్థిగా నన్ను, ఎమ్మెల్యే అభ్యర్థిగా అదీప్‌రాజ్‌ను ఆశీర్వదించాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మీ చేతిలో పెట్టారన్నారు. ముఖ్యమంత్రి ఏవైతే చేస్తారో అవే చెప్తారన్నారు.చంద్రబాబు వలే మోసపూరిత హామీలతో అధికారం చేపట్టిన తర్వాత ఏరు దాటాక తెప్ప తగలేయడం జగన్ మోహన్‌రెడ్డికి తెలియదన్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థిగా ఎటువంటి వ్యక్తిని నిలబెట్టారో మీ అందరికీ తెలుసని సీఎం రమేష్‌ను ఉద్దేశించి అన్నారు.బ్యాంకులను దోపిడీ చేసి, మోసాలకు పాల్పడిన స్థానికేతరుడైన సీఎం రమేష్‌ను కడప నుంచి దిగుమతి చేసుకున్నారన్నారు.

అండగా నిలవండి

నిబద్ధతతో ప్రజలకు సేవ చేసే ప్రభుత్వానికి, స్థానికంగా అందుబాటులో ఉండే నాయకత్వానికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు.అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను పారదర్శకంగా ప్రజల ముంగిటకే అందిస్తున్న తమకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కాపు జాతిని నిలువునా తాకట్టుపెట్టిన పవన్ కల్యాణ్‌ను నమ్మవద్దని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండా రాజీవ్ గాంధీ అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులు బూడి ముత్యాలనాయుడు,అదీప్‌రాజ్‌లను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బోకం రామునాయుడు, కొటాన రాము,పార్టీ మండల కన్వీనర్ కర్రి బాబు, నాయకులు బలిరెడ్డి కనకరాజు,దాడి సత్యనారాయణ,మామిడి బంగారునాయుడు,బోను గంగునాయుడు,మచ్చ కోటేశ్వరరావు,సంగ్రాన అప్పారావు,గల్ల గోవింద్,సాలాపు రాము తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకే పట్టం కట్టండి

- సీఎం జగన్‌తోనే అందరికీ సంక్షేమం
- ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్


మొగలిపురంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్ తదితరులు

సబ్బవరం: మీకు ఎప్పుడూ అందుబాటులో ఉండే స్థానికులకే ఈ ఎన్నికల్లో పట్టం కట్టాలని ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ కోరారు. మండలంలోని మొగలిపురంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గండి రవికుమార్ ఆధ్వర్యంలో అదీప్‌రాజ్ నేరెళ్ల చెరువు, బాపన చెరువు,గురివారి చెరువుల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీలను కలిశారు. మీరు వేసే ఓటు 5 సంవత్సరాల భవిష్యత్‌పై ఆధారపడి ఉంటుందన్నారు.ప్రజా శ్రేయస్సుకోసం నిరంతరం తపించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు.ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించి మాయమాటలు చెప్పే స్థానికేతరులైన పంచకర్ల రమేష్ బాబు, సీఎం రమేష్ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. నిత్యం అందుబాటులో ఉండే తనను ఎమ్మెల్యేగా,బూడి ముత్యాలనాయుడును ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు ఐడీ బాబు, యడ్ల నాయుడు,పార్టీ ఎమ్మెల్యే దేముడు బాబు,ఉప సర్పంచ్ వాసు,అప్పికొండ సత్యనారాయణ,బత్తిన వెంకట రమణ,ఇండుగబల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం


అయ్యప్పనగర్‌లో ప్రచారంలో పాల్గొన్న అదీప్‌రాజ్ సతీమణి శిరీష, సీనియర్ నేత దాడి రమణచిట్టి


పురుషోత్తపురం కంఫర్ట్ హోమ్స్ వాసులతో ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న దేముడు


ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కంఫర్ట్ హోమ్స్ ప్రతినిధులు, అపార్ట్‌మెంట్ వాసులు

పెందుర్తి: వైఎస్సార్‌సీపీ అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ తరఫున జీవీఎంసీ 96వ వార్డు అయ్యప్పనగర్‌లో అదీప్‌రాజ్ సతీమణి, రాంపురం సర్పంచ్ అన్నంరెడ్డి శిరీష విస్తృత ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్‌రాజ్, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత దాడి రమణచిట్టి, వార్డు అధ్యక్షుడు దాడి ఉమామహేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు శరగడం కృష్ణవేణి, నాయకులు ఆళ్ల అప్పారావు, ఆళ్ల రామలక్ష్మి, మధు పాల్గొన్నారు.

పురుషోత్తపురం కంఫర్ట్ హోమ్స్‌లో..

కంఫర్ట్ హోమ్స్ అసోషియేషన్ ప్రతినిధులు, అపార్ట్‌మెంట్ వాసులతో కార్పొరేటర్ ముమ్మన దేముడు, చందుయాదవ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సభ అధ్యక్షుడు సత్య శ్రీనివాస్, అసోషియేషన్ అధ్యక్షుడు రమణమూర్తి, కార్యదర్శి ధర్మారెడ్డి, నాయకులు శ్రీనివాస్, పెనత్స శ్రీనివాసరాజు, రామారావు, యలమంచలి శ్రీను, ఆబోతు వెంకటరమణ, ఆబోతు శ్రీను, జొన్నాడ సాయికృష్ణ, రమణమూర్తి, పిల్ల సతీష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

నవరంగ్ కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెచ్చేటి రమేష్ నాయుడు మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. బకెట్ గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని కోరారు.

మేం సిద్ధం


విజినిగిరిపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కొలుసు ఈశ్వరరావు, కర్రి అప్పలస్వామి, మజ్జి ధర్మా తదితరులు


ఆకుల వీధిలో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ నాయకులు శిదగం తాతబాబు, ఆకుల నాగరాజు తదితరులు


అడవివరంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ నాయకులు

సింహాచలం: జీవీఎంసీ 98వవార్డు అడవివరంలో శుక్రవారం పోలింగ్ బూత్‌ల వారీగా వైఎస్సార్‌సీపీ నాయకులు మేం సిద్ధం నినాదంతో ప్రచారం నిర్వహించారు. నాకు పెద్ద పెద్ద స్టార్లు అవసరం లేదు..నా ప్రజలే నాకు స్టార్ క్యాంపైనర్లు అన్న ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఆయా పోలింగ్ బూత్‌ల వారీగా కార్యకర్తలు ఆయా ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరారు. విజినిగిరిపాలెంలో వైఎస్సార్‌సీపీ 98వవార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు, అడవివరం కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, పార్టీ నాయకులు మజ్జి ధర్మా, మజ్జి రమణ పాల్గొన్నారు. అలాగే ఆయా బూత్‌ల వారీగా పార్టీ నాయకులు తెడ్లపు మహేష్, ఆకుల నాగరాజు, శిదగం తాతబాబు, గంట్ల కిరణ్ తదితరులు ప్రచారం నిర్వహించారు.

కనకమహాలక్ష్మికి క్షీరాభిషేక సేవ


క్షీరాభిషేక సేవలో కనకమహాలక్ష్మి

డాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మికి శుక్రవారం క్షీరాభిషేక సేవ నిర్వహించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ప్రత్యేక పూజ ప్రతి శుక్రవారం నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో పి. శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.500 చెల్లించిన యెడల పూజకు దంపతులు లేదా ఇద్దరిని అనుమతించనున్నట్టు చెప్పారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు 0891–2566514, 2711725 నంబర్లలో సంప్రదించవచ్చు. కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు కె. తిరుమలేశ్వరరావు, వెంపలి రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కనకమహాలక్ష్మి దేవాలయంలో శనివారం ఉదయం 8 నుంచి 9 గంటల వరకు సహస్ర తులసిపూజ నిర్వహించనున్నారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,500 పూజా రుసుం చెల్లించాలి.

స్టీల్‌ప్లాంట్ జోలికి వస్తే సహించం

కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కును అమ్మడానికి గానీ, కొనడానికి గానీ ఎవరైనా ముందుకు వస్తే అమ్మేవాడిని, కొనేవాడిని కూడా బంగాళాఖాతంలో కలిపేస్తామని ప్రగతిశీల మహిళా సంఘం ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షురాలు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమల హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్ జోలికి వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ కోసం నెల్లూరు నుంచి శ్రీకాకుళం వరకు జనచైతన్య యాత్ర చేస్తున్న, ఇండియా కూటమి నేతలతో కలిసి దీక్షాశిబిరాన్ని సందర్శించిన ఆమె కార్మికుల దీక్షకు సంఘీభావం తెలిపారు. ఆమె మాట్లాడుతూ పదేళ్ల బీజేపీ పాలనలో అన్ని రంగాలను సర్వనాశనం చేశారన్నారు. నిజమైన ప్రజాస్వామ్యం కోసం కార్మికులు, కర్షకులు, మేధావులు, కవులు, యువత పెద్ద ఎత్తున పోరుబాట పట్టాలని కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకుంటామని, కార్మికులు తలచుకుంటే ఎటువంటి పార్టీనైనా భూస్థాపితం చేస్తారని అన్నారు. కార్యక్రమంలో అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య నేత కె. వీరాంజనేయులు, పోరాట కమిటీ నాయకులు ఆదినారాయణ, అయోధ్యరామ్, వరసాల శ్రీనివాసరావు, పరంధామయ్య, ఎస్.రామారావు, రామకృష్ణ, డి.శ్రీనివాస్, గుమ్మడి నరేంద్ర పాల్గొన్నారు.

జోరుగా.. హుషారుగా..


పోలిపల్లి కూడలిలో ప్రచారం నిర్వహిస్తున్న అదీప్‌రాజ్ తండ్రి సత్యనారాయణ తదితరులు


సిమ్మన్నగారి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


పరవాడ రామ కోవెల వీధిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ వెంకటపద్మలక్ష్మి శ్రీనివాసరావు తదితరులు


అభ్యర్థుల గుర్తులను చూపిస్తున్న ఎంపీపీ, పార్టీ నేతలు

పరవాడ: వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఐదేళ్ల పాటు పార్టీలు, కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరుతున్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని విన్నవిస్తున్నారు. ఐదేళ్ల పాటు సంక్షేమ పథకాల ద్వారా ఎంత లబ్ధి చేకూరిందో వివరిస్తున్నారు.

ఇంటింటికీ గత ఐదేళ్లలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పదకాలను పెందుర్తి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ తండ్రి అన్నంరెడ్డి సత్యనారాయణ వాడచీపురుపల్లి శివారు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వాడచీపురుపల్లి శివారు పోలిపల్లి జంక్షన్, కూండ్రపు దొడ్డి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందాలంటే ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు అదీప్‌రాజ్, ముత్యాలనాయుడులను ఫ్యాను గుర్తుపై ఓటేసి గెలిపించాలని సత్యనారాయణ కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బి.అప్పలరాజు, సచివాలయ కన్వీనర్ కూండ్రపు ఉమామహేశ్వరి, కూండ్రపు తాతాజీ, బి.రామునాయుడు, వీరాస్వామి, సత్యారావు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

➤ నాయుడుపాలెంలో సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య, నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

పరవాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను మళ్లీ పొందాలంటే వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను ఫ్యాను గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాసరావు కోరారు. పరవాడ రామకోవెల వీధి, జగన్నాథం వీధులతో పాటు మరికొన్ని వీధుల్లో శుక్రవారం రాత్రి ఎంపీపీ వెంకటపద్మలక్ష్మిశ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీ నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, ఉప సర్పంచ్ బండారు రామారావు తదితరులు పాల్గొన్నారు.

దూరా 'భారం'తగ్గింది

నాడు మండలంలోని చింతగట్లతో పాటు దాదాపు ఐదు గ్రామాల ప్రజలు మండల కేంద్రం రావాలంటే సుమారు 20 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సిందే. అయితే వీరు మేహాద్రి శీలగట్టు మీదుగా ప్రయాణం చేస్తే దాదాపు 8 కిలోమీటర్ల మేర దూరం తగ్గుతుంది. అలా జరగాలంటే ఈ మార్గంలో రహదారిని అభివృద్ధి చేసి..మేహాద్రి గెడ్డ కాలువపై వంతెన నిర్మించాలి. ఈ అంశంపై అప్పట్లో టీడీపీ ప్రభుత్వానికి ఆయా గ్రామాల ప్రజలు ఎన్నో వినతులు ఇచ్చారు. ఐదేళ్ల పాటు రేపుమాపు అంటూ తాత్సారం చేసి.. చివరికి రోడ్డు నిర్మాణం ఊసే ఎత్తలేదు.

నేడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ఈ రహదారి నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారు. సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో సీఎం జగన్ ఆదేశాల మేరకు ప్రభుత్వం రూ.4.50 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ మార్గంలో రూ.1.20 కోట్లతో వంతెన నిర్మాణం పూర్తి చేశారు. ప్రస్తుతం పెదగాడి–చింతగట్ల శీలగట్టు రోడ్డు నిర్మాణం పూర్తయింది. దీంతో ఇక్కడి ప్రజల కల నెరవేరింది.ఈ రోడ్డుపై ప్రజలు రాకపోకలు సాగిస్తూ ఎంతో దూరం తగ్గిందని సంబరపడుతున్నారు.



రూ.1.20 కోట్లతో నిర్మించిన చింతగట్ల–పెదగాడి రహదారి వంతెన

- రూ.4.50 కోట్లతో పెదగాడి–చింతగట్ల రోడ్డు నిర్మాణం
- వినియోగంలోకి రూ.1.20 కోట్లతో నిర్మించిన వంతెన
- రహదారి నిర్మాణంతో తగ్గిన 8 కిలో మీటర్ల దూరాం


రూ.4.50 కోట్లతో నిర్మించిన పెదగాడి–చింతగట్ల శీలగట్టు రోడ్డు

పెందుర్తి: మండలంలోని చింతగట్ల, నందవరపువానిపాలెం, ఇప్పిలివానిపాలెం, జెర్రిపోతులపాలెం, నరవ, సబ్బవరం మండలం అమృతపురం, తవ్వవానిపాలెం ప్రాంత వాసులకు పెందుర్తి రావాలంటే ఇటు సబ్బవరం మీదుగా అయితే దాదాపు 16 కిలోమీటర్ల దూరం. అదే గోపాలపట్నం మీదుగా అయితే 19 కిలోమీటర్లు. ఈ ప్రాంతంలో కూరగాయల పంటలు ఎక్కువ ఉండడం..వీరిలో అధిక శాతం మందికి రైతుబజారు సభ్యత్వం ఉండడంతో నిత్యం వీరు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. వీరితో పాటు ఉద్యోగులు, విద్యార్థులకు కూడా ప్రయాణం భారంగా ఉండేది. ఈ నేపథ్యంలో పెదగాడి–చింతగట్ల మేహాద్రి శీలగట్టు రోడ్డు అవసరం వీరికి ఏర్పడింది. వీరి అవసరాన్ని గుర్తించిన ఎమ్మెల్యే అదీప్‌రాజ్ చొరవతో ప్రభుత్వం ఈ రహదారిపై వంతెన నిర్మించడంతో పాటు రోడ్డు నిర్మించారు. దీంతో ఆయా ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం చేసిన మేలు మరిచిపోలేమని చెబుతున్నారు.

ఐటీబీఐని సందర్శించిన డీఎస్‌టీ బృందం


ఏయూలో డీఎస్‌టీ నిపుణుల బృందం సభ్యులు

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంక్లూజివ్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేషన్(ఐటీబీఐ) కేంద్రాన్ని డీఎస్‌టీ నిపుణుల బృందం సభ్యులు డాక్టర్ అరవింద్ కుమార్, డాక్టర్ సి.ఎస్.యాదవ్ శుక్రవారం సందర్శించారు. ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ రంగాలలో పని చేస్తున్న విధానాన్ని రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ వివరించారు. ఐటీబీఐ సీఈవో రవి ఈశ్వరపు గతేడాది కాలంలో నిర్వహించిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలియజేశారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకుని లాభదాయకంగా పయనిస్తున్న విధానాన్ని వివరించారు. స్టార్టప్ సంస్థల ఏర్పాటుకు భవనాల అవసరం ఉందని, దీనికి అవసరమైన నిధులను డీఎస్‌టీ తరఫున అందించాలని కోరారు. డీఎస్‌టీ ప్రతినిధులు ఏయూ ఐటీబీఐ పనితీరును నిశితంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మరింత అభివృద్ధి చేయడానికి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీబీఐ ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ ఆచార్య హెచ్.పురుషోత్తం, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణరావు, రీసెర్చ్ డెవలప్‌మెంట్ డీన్ ఆచార్య కె.బసవయ్య, ఆచార్య ఎ.కె.ఎం.పవార్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై గ్రీన్ క్లైమేట్ అవగాహన


ఓటు హక్కుపై కరపత్రాలు పంపిణీ చేస్తున్న జేవీ రత్నం

మహారాణిపేట : మనం వేసే ఓటే మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్‌జీవో వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం అన్నారు. శుక్రవారం ఉదయం ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ స్వీప్ కార్యక్రమాన్ని ఫిషింగ్ హార్బర్ చేపలు మార్కెట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేధావులు, విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. తమకు ఇష్టమైన నాయకులు పోటీలో లేకుంటే ×నోటా బటన్ నొక్కి పైన ఉన్న వారెవరూ కాదు అని, తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాక్షన్ ఎయిడ్ ఫెలోషిప్ ప్రతినిధి కృష్ణకుమారి, గ్రీన్ క్లైమేట్ టీం వలంటీర్లు రవితేజ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
పెందుర్తి
✆ 9885181097

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పెందుర్తి
✆ 9912222753
Office mail : sakshiadvtvsp@gmail.com